# ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ (రి),

3వ అంతస్తు, గగన్ విహార్, యం.జె.రోడ్డు, నాంపల్లి, హైదరాబాద్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిభావంతులైన గ్రామీణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో 1972 సం,, లో ఆం.ప్ర.గురుకుల విద్యాలయాల సంస్థను స్థాపించినది. ప్రస్తుతం సంస్థ ఆధ్వర్యంలో 99 గురుకుల పాఠశాలలు నడుపబడుచున్నవి. గత 42 సంవత్సరాలుగా గురుకుల పాఠశాలలు 10వ తరగతిలో మంచి ఫలితాలను సాధిస్తూ పేద విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్నాయి.

## ఆంధ్ర ప్రదేశ్ గురుకుల పాఠశాలల ప్రత్యేకతలు

- గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి 1:25 గా ఉంటుంది.
- గురుకుల పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలు గల ఉపాధ్యాయులచే బోధన ఉంటుంది.
- ప్రతి హౌస్ మాస్టర్ 40 విద్యార్థుల కు లోకో-పేరెంట్ గా వ్యవహరిస్తూ విద్య లో వారి పురోగతి మరియు సంక్షేమాలను అనునిత్యం పర్యవేక్షిస్తారు.
- ఈ పాఠశాలల్లో దినచర్య ఉదయం.5.00 గం., నుండి వ్యాయామము, యోగా, మాస్ డ్రిల్ మొదలగు కార్యక్రమాలతో మొదలవుతుంది.
- 7.45 గం., నుండి తరగతులు ప్రారంభమై 1.30 గం., లవరకు విద్యా బోధన, 2.30 నుండి 4.30 వరకు మరియు రాత్రి 7.00 గం., నుండి 9.00 గం., లవరకు హౌస్ మాస్టర్ల పర్యవేక్షణలో చదువు ఉంటుంది.
- గురుకుల పాఠశాలల్లో విద్య తో పాటు ప్రతి రోజు సాయంత్రం 4.30 గం., నుండి క్రీడలు మరియు ఇతర సహ పాఠ్యాంశ కార్యక్రమాలు కూడా ఉంటాయి.
- సంస్థ బాలబాలికలకు వేరు వేరుగా గురుకుల పాఠశాల లు నిర్వహిస్తున్నది.
- గురుకుల పాఠశాలల్లో ఉచిత విద్య, ఉచిత భోజన మరియు వసతి సౌకర్యాలు కల్పించబడును.

ఈ సంస్థ పాఠశాలలు ప్రదర్శిస్తున్న అత్యుత్తమ ఫలితాల కారణంగా ప్రభుత్వంవారు మూడు గురుకుల పాఠశాలలను (1.తాడికొండ-గుంటురు జిల్లా, 2.కొడిగెనహల్లి-అనంతపురం జిల్లా మరియు 3.సర్వేల్-నల్లగొండ జిల్లా) రీజనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ గా గుర్తించి ప్రత్యేక మౌలిక వసతులు కల్పించుటకు నిర్ణయించారు. ఈ మూడు రీజనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లు 2013-14 విద్యాసంవత్సరంనుండి అమలులో ఉన్నవి.

## ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష ద్వారా 5వ తరగతికి 2014-15 విద్యాసంవత్సరానికి ప్రవేశము కొరకు సమాచారము

ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుచున్న 73 సాధారణ, 26 మైనారిటీ గురుకుల పాఠశాలల్లో **5**వ తరగతి (ఇంగ్లీషు మీడియం - ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సిలబస్) లో ప్రవేశానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రవేశ పరీక్ష తేది.**27-04-2014** నాడు ఉదయం.11.00 గం.,ల నుండి 1.00 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ డివిజన్లలో కేంద్రాలలో నిర్వహించబడును.

### I. అర్హత:

1. **వయస్సు:-**
   a) ఓసి, మరియు బి.సి కులాలకు చెందినవారు 01-09-2003 మరియు 31-08-2005 మధ్య పుట్టిఉండాలి (9 నుండి 11 సంవత్సరాల వయస్సు మించి ఉండరాదు).
   b) యస్.సి. మరియు యస్.టి లకు చెందినవారు 01-09-2001 మరియు 31-08-2005 మధ్య పుట్టిఉండాలి (9 నుండి 13 సంవత్సరాల వయస్సు మించి ఉండరాదు).
2. **ఆదాయ పరిమితి:** అభ్యర్థి యొక్క తల్లి, తండ్రి/సంరక్షకుల సంవత్సరాదాయము (2013-14) రూ.60,000/- మించి ఉండరాదు. (సైనికోద్యోగుల పిల్లలకు ఈ నియమం వర్తించదు)
3. 2012-13 & 2013-14 విద్యాసంవత్సరాలు నిరవధికంగా ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి ఉండాలి.
4. 2013-14 విద్యాసంవత్సరం లో నిరవధికంగా ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో **4వతరగతి** చదువుతూ ఉండాలి.

### II. పాఠశాలలో ప్రవేశము:-

- విద్యార్థుల ఎంపికకు ప్రతి జిల్లా ఒక యూనిట్ గా పరిగణింప బడుతుంది.
- జిల్లాలోని **సాధారణ గురుకుల పాఠశాలలో** ప్రవేశానికి ఆ జిల్లా లోని **గ్రామీణప్రాంత పాఠశాలల్లో చదువుతూ ఉండాలి.** (యస్.సి. యస్.టి కేటగిరివారికి మినహాయింపు). ఈ నిబంధన హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలలకు చెందిన సాధారణ గురుకుల పాఠశాలకు వర్తించదు.
- కొన్ని మైనారిటీ పాఠశాలల్లో ఇతర జిల్లాలకు చెందిన విద్యార్థులు కూడా ప్రవేశానికి అర్హులు.
- 3 రీజనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలల్లో ప్రవేశానికి
  1. సర్వేల్ (నల్లగొండజిల్లా)- 10 తెలంగాణా జిల్లాలవారు
  2. తాడికొండ (గుంటూరు జిల్లా)- 8 కోస్తా జిల్లాల వారు (నెల్లూరు తప్ప)
  3. కొడిగెనహళ్ళి (అనంతపురం జిల్లా)- 4 రాయలసీమ జిల్లాలు & నెల్లూరు జిల్లా వారు అర్హులు.

## III. ప్రవేశ పరీక్ష :

1. ప్రవేశ పరీక్ష 1.తెలుగు/ఉర్దూ, 2. లెక్కలు మరియు 3.పరిసరాల విజ్ఞానము లలో 4వ తరగతి స్థాయితో 2 గంటల వ్యవధిలో 100 మార్కులకు (తెలుగు/ఉర్దూ 30, లెక్కలు 35 మరియు పరిసరాల విజ్ఞానము సబ్జక్టులో 35 మార్కులతో) అబ్జెక్టివ్ టైపులో ఉంటుంది.
2. ఓ.యం.ఆర్ (OMR) షీట్ లో జవాబులు గుర్తించు పద్ధతిలో వుంటుంది.
3. విద్యార్థులకోసం సమూనా ప్రశ్నాపత్రము మరియు సమూనా ఓ.యం.ఆర్. జవాబు పత్రము లు పట్టిక (5) మరియు (6) నందు ఇవ్వబడినవి.
4. పరీక్ష ప్రశ్నాపత్రము తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలోనూ మైనారిటీ లకు ఉర్దూలోనూ వుంటుంది.

## IV. పరీక్షా కేంద్రాలు:

జిల్లా నందలి రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారిచే నిర్ణయించబడిన పరీక్షా కేంద్రాలలో వారి నిర్వహణలోనే పరీక్ష జరుగుతుంది. రెవెన్యూ డివిజన్ల వివరాలు జిల్లాల వారిగా పట్టిక( 3) నందు ఇవ్వబడినవి

## V. పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక విధానం:

అర్హులైన అభ్యర్థులకు

1. ప్రవేశ పరీక్ష లో ప్రతిభ,
2. రిజర్వేషన్ , (రిజర్వేషన్ల వివరాలు పట్టిక ( 1 ) నందు ఇవ్వబడినవి).
3. స్థానికత,
4. ప్రత్యేక కేటగిరి, (మైనారిటీ/అనాథ/సైనికోద్యోగుల పిల్లలు)
5. అభ్యర్థి కోరిన పాఠశాల ప్రాధాన్యత ల ఆధారంగా ఎంపిక జరుగును.
6. విద్యార్థుల ఎంపికలో సమానమైన ర్యాంకు ఒకరికంటే ఎక్కువమందికి వచ్చినపుడు, పుట్టినతేది, గణితంలో మార్కులు, పరిసరాల విజ్ఞానంలో పొందిన మార్కులను పరిగణలోకి తీసుకుంటారు.
7. ఏదేని ఒక రిజర్వేషన్ కేటగిరిలో అభ్యర్థులు లేనియడల అట్టి రిజర్వేషన్ ఖాళీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తదుపరి రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులకు కేటాయిస్తారు. కానీ మైనారిటీ పాఠశాలలకు చెందిన ఖాళీలను మైనారిటీ అభ్యర్థులతో మాత్రమే నిపుతారు. ఈ పాఠశాలల మైనారిటీ ఖాళీలను వేరే ఏకేటగిరి వారికీ కేటాయించరు.
8. ప్రత్యేక కేటగిరి లకు సంబంధించిన (అంగవైకల్య, అనాథ, సైనికోద్యోగుల పిల్లలు) ఖాళీలు మిగిలినచో అట్టి ఖాళీలను మెరిట్ ప్రాతిపదికన ఓపెన్ కాటగిరి వారికి కేటాయిస్తారు.
9. జిల్లాల వారిగా పాఠశాలల వివరాలు, ఆ పాఠశాలల్లో ప్రవేశానికి అర్హతగల జిల్లాలు పట్టిక ( 2 ) నందు ఇవ్వబడినవి.
10. ఎంపికైన అభ్యర్థులు ప్రవేశానికి అర్హులు కానిచో అట్టి ప్రవేశాన్ని నిరాకరించుటకు సంస్థకు అధికారం ఉంది.

11. ప్రవేశానికి ఎంపికైన విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్లు **http://aprjdc.cgg.gov.in** మరియు **www.apresidential.gov.in** వెబ్ సైట్ల లో 01-06-2014 నాటికి ఉంచబడతాయి.
12. ప్రవేశానికి ఎంపికైన అభ్యర్థులకు మాత్రమే ప్రవేశ అనుమతి పత్రాలు (Call Letters) పంపబడును.

## VI. దరఖాస్తు చేయు విధానం:

1. అభ్యర్థులు పై అర్హతలు పరిశీలించుకొని సంతృపిచెందిన తరువాత ఏదేని **మీసేవా/ ఏ.పి.ఆన్ లైన్** కేంద్రానికి ప్రాథమిక వివరాలతో (1.అభ్యర్థిపేరు, 2.పుట్టినతేది మరియు 3.మొబైల్ నెం.) వెళ్ళి రూ 50/- చెల్లించిన తరువాత ఒక జర్నల్ నెంబరు ఇవ్వబడుతుంది.
2. జర్నల్ నెంబరు పొందినంత మాత్రాన దరఖాస్తు చేసుకొన్నట్లు కాదు. అది కేవలం దరఖాస్తు రుసుము చెల్లించినట్లు తెలియచేయు నెంబరు మాత్రమే.
3. ఆ జర్నల్ నెంబరు ఆధారంగా ఏదేని ఇంటర్నెట్ సెంటరునుండి **(మీసేవా /ఏ.పి.ఆన్ లైన్** కేంద్రా లతో సహా) **http://aprjdc.cgg.gov.in** ద్వారా ఆన్ లైన్ లో **దరఖాస్తు** చేసుకోవాలి. ఈ జర్నల్ నెంబరు ను పరీక్ష ఫీజు చెల్లించిన కాలమ్ లో నమోదు చేయవలెను.
4. **గడువు:** ఆన్ లైనుద్వారా దరఖాస్తు ది. 20-03-2014 నుండి 02-04-2014 వరకు చేసుకో వచ్చును.
5. ఆన్ లైన్ లో **దరఖాస్తు** ను పంపినతరువాత ఒక **రిఫరెన్స్ నెంబరు ఇవ్వబడును**. ఒక కాపీని ప్రింట్ తీసుకొని ఉంచుకోవాలి.
6. **నమూనా దరఖాస్తు ఫారంను పట్టిక (4) లో ఇవ్వబడినది. దరఖాస్తును ఇంటర్నెట్ ద్వారా నింపడానికి ముందుగా నమూనా దరఖాస్తును నింపుకొని ఒక పాస్ పోర్ట్ సైజు (35 mm X 45 mm) ఫోటోను కూడా తీసుకొని వెళ్ళాలి. ఫోటోను స్కాన్ చేసి ఆన్ లైనులో చూపిన విధముగా అప్ లోడ్ చేయవలెను.**
7. దరఖాస్తు చేయుసమయానికి అభ్యర్థివద్ద కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, ప్రత్యేక కేటగిరి ధృవీకరణ, స్టడీ మరియు బోనఫైడ్ ధృవీకరణ, పుట్టినతేది ధృవీకరణ మొదలగు పత్రాలు (ఒరిజినల్) పొందియుండాలి. ఒక వేళ దరఖాస్తు సమయానికి లేనియడల అట్టి వారు పైన తెలిపిన ధృవీకరణ పత్రాలు ప్రవేశ సమయానికల్లా పొందియుండాలి. ధృవపత్రాల ఒరిజినల్స్ ప్రవేశ సమయంలో సమర్పించాలి. లేనియడల విద్యార్థి ఎంపిక కాబడిననూ ప్రవేశము కల్పించబడదు.
8. ఆన్ లైన్ లో కాక నేరుగా సంస్థకు గాని, గురుకుల పాఠశాలలకు గాని పంపిన దరఖాస్తులను పరిశీలించరు. అట్టి అభ్యర్థులను పరీక్షకు అనుమతించరు.

## **VII.** హాల్ టికెట్లు:

1. పరీక్షతేదీకి 7 రోజుల ముందుగా తమ **రిఫరెన్స్ నెంబరుద్వారా** హాల్ టికెటును దగ్గరలోని ఏదేని ఇంటర్నెట్ సెంటరునుండి పొందవచ్చును.
2. హాల్ టికెట్లు పోస్టులో గాని నేరుగా గాని అభ్యర్థులకు పంపబడవు కేవలం ఇంటర్నెట్ ద్వారా మాత్రమే డౌన్ లోడ్ చేసుకోవాలి.
3. అర్హత లేని అభ్యర్థుల దరఖాస్తులు తిరస్కరించబడును.

## **VIII.** దరఖాస్తు నింపుటలో అభ్యర్థులకు కొన్ని ముఖ్య సూచనలు:

1. **దరఖాస్తును** ఆన్ లైన్ లో **పంపడానికి ముందుగా నమూనా దరఖాస్తును నింపు** కోవాలి.
2. పరీక్షా కేంద్రాన్ని ఎంచుకొనడానికి ముందు పరీక్షా కేంద్రాల పట్టికను చూచుకొని నింపాలి.
3. పాఠశాల ప్రాధాన్యతా క్రమము ఎంచుకొనడానికి ముందు పాఠశాలల పట్టికను చూచుకొని నింపాలి.
4. **పాస్ పోర్ట్ సైజు** ఫోటో **(35 mm X 45 mm)** ను సిద్ధంగా వుంచుకోవాలి.
5. దరఖాస్తును నింపునపుడు అభ్యర్థి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయవలెను.
6. దరఖాస్తు నింపుటలో జరుగు పొరపాట్లకు అభ్యర్థియే పూర్తి భాధ్యత వహించాలి.
7. తదుపరి ఏ విధమైన మార్పులు చేయబడవు.
8. ఒక సారి దరఖాస్తు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన తరువాత ఎలాంటి మార్పులకు తావులేదు. కావున దరఖాస్తు అప్ లోడ్ చేయుటకు ముందే సరిచూచుకోవాలి.
9. ప్రవేశ పరీక్షకు హాజరైనంత మాత్రముననే ప్రవేశమునకు అర్హులుకారు.

**కార్యదర్శి**

## పట్టిక (1)

## IX. సాధారణ మరియు మైనారిటీ పాఠశాలల్లో రిజర్వే షన్ల వివరాలు

| S. No | Category of Schools | Percentage of Reservations (%) | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | OC/ EBC | B.C | | | | | SC | ST | PHC | Children of Armed personnel | MINORITY | ORPHANS |
| | | | A | B | C | D | E | | | | | | |
| 1 | Regional Center of excellence **-03** General **-70** | 41 | 7 | 10 | 1 | 7 | 4 | 15 | 6 | 3 | 3 | - | 3 |
| 2 | Minority **-26** | - | - | - | - | - | - | 15 | 6 | 3 (Minoroty-PHC) | - | 73 | 3 |

## పట్టిక ( 2 )

## X. జిల్లాల వారిగా ఆ జిల్లాలో చదువుచున్న విద్యార్థులకు ప్రవేశానికి అర్హతగల గురుకుల పాఠశాలల వివరాలు

| Sno | For the Students of the District | Eligible Schools for admission | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Sno | for Boys | Catg | Sno | For Girls | Catg |
| 1 | SRIKAKULAM | 1 | Regional Centre of Excellence-Tadikonda-Guntur Dt. | General | 1 | APRS Vomaravalli-Srikakulam Dt. | General |
| | | 2 | APRS S M Puram-Srikakulam Dt. | General | 2 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 3 | APRS Machilipatnam-Krishna Dt. | Minority | 3 | APRS Guntur-Guntur dt. | Minority |
| | | 4 | APRS Guntur-Guntur Dt. | Minority | 4 | APRS Vijayawada-Krishna Dt. | Minority |
| | | 5 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | |
| 2 | VIZIANAGARAM | 1 | Regional Centre of Excellence-Tadikonda-Guntur Dt. | General | 1 | APRS Thatipudi-Vizianagaram Dt. | General |
| | | 2 | ARPS Bobbilli-Vizianagaram Dt. | General | 2 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 3 | APRS Machilipatnam-Krishna Dt. | Minority | 3 | APRS Guntur-Guntur dt. | Minority |
| | | 4 | APRS Guntur-Guntur Dt. | Minority | 4 | APRS Vijayawada-Krishna Dt. | Minority |
| | | 5 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | |
| 3 | VISHAKAPATNAM | 1 | Regional Centre of Excellence-Tadikonda-Guntur Dt. | General | 1 | APRS Bheemunipatnam-Visakhapatnam Dt | General |
| | | 2 | APRS Narsipatnam-Visakhapatnam Dt | General | 2 | APRS Yelamanchili at (Achutapuram ) -Visakhapatnam Dt | General |
| | | 3 | APRS Machilipatnam-Krishna Dt. | Minority | 3 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 4 | APRS Guntur-Guntur Dt. | Minority | 4 | APRS Guntur-Guntur Dt. | Minority |
| | | 5 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | 5 | APRS Vijayawada-Krishna Dt. | Minority |
| 4 | EAST GODAVARI | 1 | Regional Centre of Excellence-Tadikonda-Guntur Dt. | General | 1 | APRS Tuni-East Godavari Dt | General |
| | | 2 | APRS Bhupathipalem-East Godavari Dt | General | 2 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 3 | APRS Machilipatnam-Krishna Dt. | Minority | 3 | APRS Guntur-Guntur dt. | Minority |
| | | 4 | APRS Guntur-Guntur Dt. | Minority | 4 | APRS Vijayawada-Krishna Dt. | Minority |

| Sno | For the Students of the District | Eligible Schools for admission | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Sno | for Boys | Catg | | Sno | For Girls | Catg |
| | | 5 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 5 | WEST GODAVARI | 1 | Regional Centre of Excellence-Tadikonda-Guntur Dt. | General | | 1 | APRS Nagireddygudem-West Godavari Dt | General |
| | | 2 | APRS Appalarajugudem-West Godavari Dt | General | | 2 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 3 | APRS Machilipatnam-Krishna Dt. | Minority | | 3 | APRS Guntur-Guntur Dt. | Minority |
| | | 4 | APRS Guntur-Guntur Dt. | Minority | | 4 | APRS Vijayawada-Krishna Dt. | Minority |
| | | 5 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 6 | KRISHANA | 1 | Regional Centre of Excellence-Tadikonda-Guntur Dt. | General | | 1 | APRS Musunuru-Krishna Dt | General |
| | | 2 | APRS Puligadda-Krishna Dt | General | | 2 | APRS Nimmakuru-Krishna Dt | General |
| | | 3 | APRS Nimmakuru-Krishna Dt | General | | 3 | APRS Ibrahimpatnam-Rangareddy Dt. | Minority |
| | | 4 | APRS Machilipatnam-Krishna Dt | Minority | | 4 | APRS Guntur-Guntur Dt. | Minority |
| | | 5 | APRS Guntur-Guntur Dt. | Minority | | 5 | APRS Vijayawada-Krishna Dt. | Minority |
| | | 6 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 7 | GUNTUR | 1 | Regional Centre of Excellence-Tadikonda-Guntur Dt. | General | | 1 | APRS Kavuru-Guntur Dt | General |
| | | 2 | APRS Tadikonda (new) -Guntur Dt | General | | 2 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 3 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | 3 | APRS Guntur-Guntur Dt. | Minority |
| | | 4 | APRS Nellore-Nellore Dt. | Minority | | 4 | APRS Vijayawada-Krishna Dt. | Minority |
| | | 5 | APRS Guntur | Minority | | | | |
| | | | | | | | | |
| 8 | PRAKASAM | 1 | Regional Centre of Excellence-Tadikonda-Guntur Dt. | General | | 1 | APRS Ammanabrolu-Prakasam Dt | General |
| | | 2 | APRS Ganapavaram-Prakasam Dt | General | | 2 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 3 | APRS Santhanuthalapadu-Prakasam Dt | General | | 3 | APRS Kurnool-Kurnool Dt | Minority |
| | | 4 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | 4 | APRS Vijayawada-Krishna Dt. | Minority |
| | | 5 | APRS Nellore-Nellore Dt. | Minority | | | | |
| | | 6 | APRS Guntur-Guntur Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 9 | NELLORE | 1 | Regional Centre of Excellence-Kodigenahalli-Anantapur Dt. | General | | 1 | APRS Venkatagiri-Nellore Dt | General |
| | | 2 | APRS Chelamananchenu-Nellore Dt | General | | 2 | APRS Thummalapenta-Nellore Dt | General |
| | | 3 | APRS Gandipalem-Nellore Dt | General | | 3 | APRS Atmakur-Nellore Dt | General |
| | | 4 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | 4 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 5 | APRS Nellore- Nellore Dt | Minority | | 5 | APRS Kurnool-Kurnool Dt | Minority |
| | | 6 | APRS Guntur-Guntur Dt. | Minority | | 6 | APRS Vijayawada-Krishna Dt. | Minority |
| | | | | | | 7 | APRS Chittoor-Chittoor Dt. | Minority |
| | | | | | | | | |
| 10 | CHITTOOR | 1 | Regional Centre of Excellence-Kodigenahalli-Anantapur Dt. | General | | 1 | APRS Kammananapalli-Chittoor Dt | General |
| | | 2 | APRS Gyarampalli-Chittoor Dt | General | | 2 | APRS Pileru-Chittoor Dt | General |
| | | 3 | APRS Kadapa-Y.S.R Dt. | Minority | | 3 | APRS Gurramkonda-Chittoor Dt | General |
| | | 4 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | 4 | APRS Kalakada-Chittoor Dt | General |
| | | 5 | APRS Ananthapur-Anantapur Dt. | Minority | | 5 | APRS Vempalli-YSR Dt. | Minority |
| | | | | | | 6 | APRS Chittoor-Chittoor Dt | Minority |
| | | | | | | 7 | APRS Valmikipuram-Chittoor Dt | Minority |
| | | | | | | 8 | APRS Kalikiri-Chittoor Dt | Minority |

| Sno | For the Students of the District | Eligible Schools for admission | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Sno | for Boys | Catg | | Sno | For Girls | Catg |
| | | | | | | 9 | APRS Pileru-Chittoor Dt | Minority |
| | | | | | | 10 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | | | | | | | |
| 11 | ANANTAPUR | 1 | Regional Centre of Excellence-Kodigenahalli-Anantapur Dt. | General | | 1 | APRS Gooty-Anantapur Dt | General |
| | | 2 | APRS Kalyandurg-Anantapur Dt | General | | 2 | APRS Kurnool-Kurnool Dt. | Minority |
| | | 3 | APRS Kurnool-Kurnool Dt. | Minority | | 3 | APRS Vempalli-YSR Dt. | Minority |
| | | 4 | APRS Ananthapur-Anantapur Dt | Minority | | 4 | APRS Valmikipuram-Chittoor Dt. | Minority |
| | | 5 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | 5 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | | | | | | | |
| 12 | Y.S.R (Kadapa) | 1 | Regional Centre of Excellence-Kodigenahalli-Anantapur Dt. | General | | 1 | APRS Mylavaram-YSR Dt | General |
| | | 2 | APRS Mukkavaripalli-YSR Dt | General | | 2 | APRS Vempalli-YSR Dt. | Minority |
| | | 3 | APRS Kadapa-YSR Dt | Minority | | 3 | APRS Valmikipuram-Chittoor Dt. | Minority |
| | | 4 | APRS Ananthapur-Anantapur Dt. | Minority | | 4 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 5 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | 5 | APRS Chittoor-Chittoor Dt. | Minority |
| | | | | | | | | |
| 13 | KURNOOL | 1 | Regional Centre of Excellence-Kodigenahalli-Anantapur Dt. | General | | 1 | APRS Banavasi-Kurnool Dt | General |
| | | 2 | APRS Pathikonda-Kurnool Dt | General | | 2 | ARPS Kurnool-Kurnool Dt | Minority |
| | | 3 | APRS Kalvabugga-Kurnool Dt | General | | 3 | APRS Vempalli-YSR Dt. | Minority |
| | | 4 | APRS Kurnool-Kurnool Dt | Minority | | 4 | APRS Valmikipuram-Chittoor Dt. | Minority |
| | | 5 | APRS Ananthapur-Anantapur Dt. | Minority | | 5 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 6 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 14 | MAHABUBNAGAR | 1 | Regional Centre of Excellence-Sarvail-Nalgonda Dt. | General | | 1 | APRS Balanagar-MBNR Dt | General |
| | | 2 | APRS Beechupalli-MBNR Dt | General | | 2 | APRS Mahabubnagar-MBNR Dt | Minority |
| | | 3 | APRS Sangareddy-Medak Dt. | Minority | | 3 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 4 | APRS Kamareddy-Nizamabad Dt. | Minority | | | | |
| | | 5 | APRS Wanaparthy-MBNR Dt | Minority | | | | |
| | | 6 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 15 | HYDERABAD | 1 | Regional Centre of Excellence-Sarvail-Nalgonda Dt. | General | | 1 | APRS Borabanda--Hyderabad | General |
| | | 2 | APRS Borabanda(B)-Hyderabad | General | | 2 | APRS Mahabubnagar-MBNR Dt | Minority |
| | | 3 | ARPS Barkas-Hyderabad | Minority | | 3 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 4 | APRS Vanasthalipuram-Hyderabad | Minority | | | | |
| | | 5 | APRS Kamareddy-Nizamabad Dt. | Minority | | | | |
| | | 6 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 16 | RANGA REDDY | 1 | Regional Centre of Excellence-Sarvail-Nalgonda Dt. | General | | 1 | APRS Tanduru- Rangareddy Dt. | General |
| | | 2 | APRS Keesaragutta-Rangareddy Dt. | General | | 2 | APRS Vikaraabd- Rangareddy Dt. | General |
| | | 3 | APRS Barkas-Hyderabad Dt. | Minority | | 3 | APRS Mahabubnagar-MBNR Dt. | Minority |
| | | 4 | APRS Vanasthalipuram-Hyderabad | Minority | | 4 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 5 | APRS Kamareddy-Nizamabad Dt. | Minority | | | | |
| | | 6 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 17 | MEDAK | 1 | Regional Centre of Excellence-Sarvail-Nalgonda Dt. | General | | 1 | APRS Medak-Medak Dt | General |

| Sno | For the Students of the District | Eligible Schools for admission | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Sno | for Boys | Catg | | Sno | For Girls | Catg |
| | | 2 | APRS Lingampalli-Medak Dt | General | | 2 | APRS Siddipet-Medak Dt | General |
| | | 3 | APRS Toofran-Medak Dt | General | | 3 | APRS Zaheerabad (Digwal) -Medak Dt | General |
| | | 4 | APRS Sangareddy-Medak Dt | Minority | | 4 | APRS Mahabubnagar-MBNR Dt. | Minority |
| | | 5 | APRS Zaheerabad-Medak Dt | Minority | | 5 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 6 | APRS Kamareddy-Nizamabad Dt. | Minority | | | | |
| | | 7 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 18 | NIZAMABAD | 1 | Regional Centre of Excellence-Sarvail-Nalgonda Dt. | General | | 1 | ARPS Pochampad(G) -Nizamabad Dt. | General |
| | | 2 | APRS Pochampad(B) -Nizamabad Dt. | General | | 2 | APRS Bodhan-Nizamabad Dt. | General |
| | | 3 | APRS Madnoor-Nizamabad Dt. | General | | 3 | APRS Mahabubnagar-MBNR Dt. | Minority |
| | | 4 | APRS Zaheerabad-Medak Dt. | Minority | | 4 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 5 | APRS Nagaram-Nizamabad Dt. | Minority | | | | |
| | | 6 | APRS Kamareddy-Nizamabad Dt. | Minority | | | | |
| | | 7 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 19 | ADILABAD | 1 | Regional Centre of Excellence-Sarvail-Nalgonda Dt. | General | | 1 | APRS Nirmal-Adilabad Dt | General |
| | | 2 | APRS Bellampalli-Adilabad Dt | General | | 2 | APRS Mahabubnagar-MBNR Dt. | Minority |
| | | 3 | APRS Warangal-Warangal Dt. | Minority | | 3 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 4 | APRS Kamareddy-Nizamabad Dt. | Minority | | | | |
| | | 5 | APRS Nagaram-Nizamabad Dt. | Minority | | | | |
| | | 6 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 20 | KARIMNAGAR | 1 | Regional Centre of Excellence-Sarvail-Nalgonda Dt. | General | | 1 | APRS Vangara-Karimnagar Dt | General |
| | | 2 | APRS Peddapurcamp-Karimnagar Dt | General | | 2 | APRS Thatipalli-Karimnagar Dt | General |
| | | 3 | APRS Medaram-Karimnagar Dt | General | | 3 | APRS Nerella-Karimnagar Dt | General |
| | | 4 | APRS Warangal-Warangal Dt. | Minority | | 4 | APRS Mahabubnagar-MBNR Dt. | Minority |
| | | 5 | APRS Nagaram-Nizamabad Dt. | Minority | | 5 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 6 | APRS Kamareddy-Nizamabad Dt. | Minority | | | | |
| | | 7 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 21 | WARANGAL | 1 | Regional Centre of Excellence-Sarvail-Nalgonda Dt. | General | | 1 | APRS Hasanparthy-Warangal Dt | General |
| | | 2 | APRS Bandarupalli-Warangal Dt | General | | 2 | APRS Kodakandla-Warangal Dt | General |
| | | 3 | APRS Velair-Warangal Dt | General | | 3 | APRS Nekkonda-Warangal Dt | General |
| | | 4 | APRS Warangal-Warangal Dt | Minority | | 4 | APRS Mahabubnagar-MBNR Dt. | Minority |
| | | 5 | APRS Sangareddy-Medak Dt. | Minority | | 5 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | 6 | APRS Kamareddy-Nizamabad Dt. | Minority | | | | |
| | | 7 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | | | |
| | | | | | | | | |
| 22 | KHAMMAM | 1 | Regional Centre of Excellence-Sarvail-Nalgonda Dt. | General | | 1 | APRS Wyra-Khammam Dt | General |
| | | 2 | APRS Enkoor-Khammam Dt | General | | 2 | APRS Burgampahad-Khammam Dt | General |
| | | 3 | APRS Sangareddy-Medak Dt. | Minority | | 3 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority |
| | | 4 | APRS Kamareddy-Nizamabad Dt. | Minority | | 4 | APRS Mahabubnagar-MBNR Dt. | Minority |
| | | 5 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | 5 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |
| | | | | | | | | |
| 23 | NALGONDA | 1 | Regional Centre of Excellence- | General | | 1 | APRS Choutuppal- Nalgonda Dt. | General |

| Sno | For the Students of the District | Eligible Schools for admission | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Sno | for Boys | Catg | | Sno | For Girls | Catg |
| | | | Sarvail-Nalgonda Dt. | | | | | |
| | | 2 | APRS Thungathurthy- Nalgonda Dt. | General | | 2 | APRS Ramannapet- Nalgonda Dt. | General |
| | | 3 | APRS Nagaram-Nizamabad Dt. | Minority | | 3 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority |
| | | 4 | APRS Kamareddy-Nizamabad Dt. | Minority | | 4 | APRS Mahabubnagar-MBNR Dt. | Minority |
| | | 5 | APRS Nalgonda-Nalgonda Dt. | Minority | | 5 | APRS Ibrahimpatnam -Rangareddy Dt. | Minority |

గమనిక:

1. పైన తెలిపిన అన్ని సాధారణ (General) పాఠశాలల్లో 80 సీట్లు నింపబడతాయి (యలమంచిలి (అచ్యుతాపురం), విశాఖపట్నం జిల్లా, సంతనూతలపాడు- ప్రకాశం జిల్లా, నెక్కొండ-వరంగల్ జిల్లా, మేడారం-కరీంనగర్ జిల్లాలలో 40 సీట్లు మాత్రమే నింపబడతాయి).
2. సాధారణ (General) ఖాళీలన్నీ కుడా సంబంధిత జిల్లాల అభ్యర్థులకు మాత్రమే కేటాయించబడును. ~~ఈ~~ ఖాళీలకు అన్ని కేటగిరిల అభ్యర్థులు అర్హులు.
3. మైనారిటీ (Minority) పాఠశాలల్లో 80 సీట్లు నింపబడతాయి (నగరం-నిజామాబాద్ జిల్లా, గుంటూరు(మైనారిటీ బాలురు), కర్నూలు (మైనారిటీ బాలురు) లలో 40 సీట్లు మాత్రమే నింపబడతాయి).
4. మైనారిటీ (Minority) పాఠశాలల్లో ఖాళీలకు అర్హతగల జిల్లాల మైనారిటీ మరియు యస్.సి/యస్.టి అభ్యర్థులకు మాత్రమే కేటాయించబడును. **మైనారిటీ పాఠశాలల్లో ఖాళీలకు బి.సి.మరియు ఒ.సి విద్యార్థులు అర్హులు కారు.**

పట్టిక ( 3 )

## XI. పరీక్షాకేంద్రాలు-రెవెన్యూ డివిజన్ల వివరాలు

| క్రమ సంఖ్య | జిల్లా | రెవెన్యూ డివిజన్ (పరీక్షాకేంద్రాలు) | | క్రమ సంఖ్య | జిల్లా | రెవెన్యూ డివిజన్ (పరీక్షాకేంద్రాలు) |
|---|---|---|---|---|---|---|
| 1 | **శ్రీకాకుళం** | టెక్కలి | | 10 | **చిత్తూరు** | మదనపల్లి |
| | | పాలకొండ | | | | చిత్తూరు |
| | | శ్రీకాకుళం | | | | తిరుపతి |
| 2 | **విజయనగరం** | పార్వతీపురం | | 11 | **అనంతపురం** | అనంతపురం |
| | | విజయనగరం | | | | ధర్మవరం |
| 3 | **విశాఖపట్నం** | నర్సీపట్నం | | | | కదిరి |
| | | పాడేరు | | | | కళ్యాణదుర్గం |
| | | అనకాపల్లి | | | | పెనుకొండ |
| | | విశాఖపట్నం | | 12 | **వై .యస్.ఆర్. (కడప)** | కడప |
| 4 | **తూర్పు గోదావరి** | రంపచోడవరం | | | | రాజంపేట |
| | | రాజమండ్రి | | | | జమ్మలమడుగు |

| క్రమ సంఖ్య | జిల్లా | రెవెన్యూ డివిజన్ (పరీక్షాకేంద్రాలు) | | క్రమ సంఖ్య | జిల్లా | రెవెన్యూ డివిజన్ (పరీక్షాకేంద్రాలు) |
|---|---|---|---|---|---|---|
| | | పెద్దాపురం | | 13 | కర్నూలు | కర్నూలు |
| | | కాకినాడ | | | | నంద్యాల |
| | | రామచంద్రాపురం | | | | ఆదోని |
| | | అమలాపురం | | 14 | మహబూబ్‌నగర్ | నారాయణపేట |
| 5 | పశ్చిమ గోదావరి | ఏలూరు | | | | గద్వాల్ |
| | | కొవ్వూరు | | | | నాగర్ కర్నూలు |
| | | నర్సాపురం | | | | మహబూబ్‌నగర్ |
| | | జంగారెడ్డి గూడెం | | | | వనపర్తి |
| 6 | కృష్ణా | విజయవాడ | | 15 | హైదరాబాద్ | హైదరాబాదు |
| | | నూజివీడు | | | | సికిందరాబాదు |
| | | మచిలీపట్నం | | 16 | రంగారెడ్డి | రంగారెడ్డి (ఈస్ట్) |
| | | గుడివాడ | | | | చేవెళ్ళ |
| 7 | గుంటూరు | తెనాలి | | | | రాజేంద్ర నగర్ |
| | | గుంటూరు | | | | మల్కాజిగిరి |
| | | గురజాల | | | | వికారాబాద్ |
| | | నర్సారావుపేట | | 17 | మెదక్ | సంగారెడ్డి |
| 8 | ప్రకాశం | ఒంగోలు | | | | మెదక్ |
| | | కందుకూరు | | | | సిద్దిపేట |
| | | మార్కాపురం | | 18 | నిజామాబాద్ | నిజామాబాద్ |
| 9 | నెల్లూరు | కావలి | | | | బోధన్ |
| | | నెల్లూరు | | | | కామారెడ్డి |
| | | గూడూరు | | 19 | ఆదిలాబాద్ | ఆదిలాబాద్ |
| | | నాయుడుపేట | | | | ఉట్నూర్ |
| | | ఆత్మకూరు | | | | నిర్మల్ |
| | | | | | | మంచిర్యాల |
| | | | | | | ఆసిఫాబాద్ |
| 20 | కరీంనగర్ | కరీంనగర్ | | 22 | ఖమ్మం | ఖమ్మం |
| | | జగిత్యాల్ | | | | భద్రాచలం |
| | | పద్దపల్లి | | | | కొత్తగూడెం |
| | | మంథని | | | | పాల్వంచ |
| | | సిరిసిల్ల | | 23 | నల్లగొండ | నల్లగొండ |
| 21 | వరంగల్ | వరంగల్ | | | | భువనగిరి |
| | | మహబూబాద్ | | | | దేవరకొండ |
| | | పరకాల | | | | మిర్యాలగూడ |
| | | జనగాం | | | | సూర్యాపేట |
| | | సర్సంపేట | | | | |

పట్టిక ( 4 )

## XII. నమూనా దరఖాస్తు

AP Residential Educational Institutions Society, Hyderabad
Admission Test for Class V (2014-15)
Application Form

1.Name of the Candidate :

Surname :

2. Mother's Name :

3. Father's name :

4. Gender (Male/Female)

5.Date (Day) (Month) (Year)

6. Study Particulars:

| Year of Study | Class in which Studied/ Studying | Medium of study | District in which school of study is located ( Write District Name) | Whether the School is ( Govt./Govt Aided/ Govt Recognized) | Whether the School is located in Rural/Urban (Write Rural if school located in Grampanchayat. Write Urban if school is in Municipality) |
|---|---|---|---|---|---|
| 2012-13 | | | | | |
| 2013-14 | | | | | |

7. Reservation Category :
(OC/SC/ST/BC-A/BC-B/BC-C/BC-D/BC-E)

8. Sub Caste

9. Exam Center(Revenue Division):
at which he/she desires to appear
for Entrance test

10. If Physically handicapped(PHC) :
write "P" if PHC along with % of handicap

11.Special Category
(Minority/Orphan/CAP(Children of Armed Personnel)

12. Medium in which candidate: (Telugu/English or Urdu/English )
desires to appear for the Test

13. Parental annual Income (2013-14)

14. Priority of Schools for Admission (Write the name of school in which admission is seeking)

1. 6.
2. 7.
3. 8.
4. 9.
5. 10.

(35mm X 45mm) size photograph

15 Postal Address:
House.No :
Village
Mandal :
District :
Pin code

Cell.No :

Declaration

I declare that the particulars furnished above are true to the best of my knowledge and belief and when ever called for the records

Signature of the Candidate:

# ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్.

## 5వ తరగతి ప్రవేశపరీక్ష (2014-15) దరఖాస్తు ఫారము

1. అభ్యర్థి పేరు :
   ఇంటిపేరు :
2. తల్లి పేరు :
3. తండ్రి పేరు :
4. బాలుడా /బాలికా :
5. పుట్టిన తేది (తేది ) (నెల) (సంవత్సరం)

**6.చదివియున్న వివరాలు:**

| చదివిన సంవత్సరము | తరగతి చదివినది/ చదువుతూ ఉన్నది | చదువుతున్న మాధ్యమము తెలుగు/ ఇంగ్లీషు / ఉర్దూ | చదువుతున్న పాఠశాల గల జిల్లా (జిల్లా పేరు తెలపండి) | చదువుతున్న పాఠశాల ప్రభుత్వ/ ప్రభుత్వ గుర్తింపు పొందిన | చదువుతున్న పాఠశాల గ్రామపంచాయితీ పరిదిలో ఉన్నచో **గ్రామీణప్రాంతం** అని మునిసిపాలిటీ లో ఉన్నచో **పట్టణప్రాంతం** అని రాయాలి |
|---|---|---|---|---|---|
| 2012-13 | | | | | |
| 2013-14 | | | | | |

7. కులము : 8. గ్రూపు
   **(ఒ.సి,బి.సి-ఎ,బి.సి-బి,బి.సి-సి,బి.సి-డి,బి.సి-ఇ,యస్.సి,యస్.టి)**
9. అభ్యర్థి హ-జరుకాగోరు పరీక్షా కేంద్రము
10. వికలాంగులైనచో ( పి) (PHC):
    అంగ వైకల్యం % ( )
11. ప్రత్యేక తరగతి అభ్యర్థులు (మైనారిటి/అనాధ/సైనికోద్యోగుల పిల్లలు)
12. పరీక్షరాయుటకు ఎంచుకొన్న భాష (తెలుగు/ఇంగ్లీషు లేదా ఉర్దూ/ఇంగ్లీషు)
13. తల్లి, తండ్రుల/సంరక్షకుల సంవత్సరాదాయము (2013-14)
14. ప్రవేశము కోరు పాఠశాలల ప్రాధాన్యతా క్రమము

| | |
|---|---|
| 1. | 6. |
| 2. | 7. |
| 3. | 8. |
| 4. | 9. |
| 5. | 10. |

(35mm X 45mm) size photograph

15 అభ్యర్థి పూర్తి చిరునామా
ఇంటి నెం.
గ్రామము:
మండలం:
జిల్లా:
పిన్:

ఫోను నెం.

పైన నింపిన సమాచారము నాకు తెలిసిన మేరకు పూర్తిగా నిజమైనదనియు దీనిపై కోరిన వెంటనే తగు ధృవపత్రాలను సమర్పించగలనని తెలియచేస్తున్నాను.

**అభ్యర్థి సంతకము.**

# రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ
# ఆం.ప్ర, హైదరాబాదు.

## 5వ తరగతి ప్రవేశ పరీక్ష
## తెలుగు నమూనా ప్రశ్నలు

---

గమనిక: *ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం, పదజాలం, భాషను గురించి తెలుసుకుందాం (వ్యాకరణాంశాలు) అనే సామర్థ్యాలకు సంబంధించిన లక్ష్యాత్మక ప్రశ్నలు ఉంటాయి.*

---

**I. ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం**

1. **"పంజరం నాకేల, పసిడి నాకేల"** అని చిలుక అన్నది కదా! దీని భావం ఏమిటి?
   1) నాకు బంగారంతో చేసిన పంజరం కావాలి.
   2) నాకు బంగారం వద్దు, పంజరం కావాలి.
   3) నాకు పంజరమూ వద్దు, బంగారమూ వద్దు.
   4) నాకు బంగారంతో చేసింది కాకుండా వేరే పంజరం కావాలి.
2. **"తినగ తినగ వేము తీయనుండు"** అనే పద్యపాదానికి భావం ఏమిటి?
   1) వేప చేదుగా ఉంటుంది కాబట్టి తినకూడదు.
   2) తినగా తినగా వేప కూడా తియ్యగా ఉంటుంది.
   3) తియ్యటి వేపను తినకూడదు.
   4) వేప తియ్యగా కూడా ఉంటుంది.

**II. పదజాలం**

3. **"పావురం, చిలుక, కోకిల, కోతి"** వీటిలో ఒక పదం వేరుగా ఉంది. దాన్ని గుర్తించండి.
   1) పావురం
   2) చిలుక
   3) కోతి
   4) కోకిల
4. **"సభలో సభ్యులందరు బాలతిమ్మరుసునే తిలకిస్తున్నారు."** అనే వాక్యంలో **'తిలకిస్తున్నారు'** అనగా
   1) వింటున్నారు
   2) మాట్లాడుతున్నారు
   3) చూస్తున్నారు
   4) తింటున్నారు

**III. భాషను గురించి తెలుసుకుందాం (వ్యాకరణాంశాలు)**

5. **"రాజు అన్నం తిని, బడికి వెళ్ళాడు."** అనే వాక్యంలో అసమాపక క్రియా పదం ఏది?
   1) వెళ్ళాడు
   2) రాజు
   3) బడి
   4) తిని

## 5వ తరగతి ప్రవేశ పరీక్ష
## 'గణితం' నమూనా ప్రశ్నలు

---

గమనిక: *సమస్యా సాధన, అనుసంధానం, భావ ప్రసారం (వ్యక్తీకరణ), కారణాలు చెప్పడం-నిరూపణలు చేయడం, దృశ్యీకరణ-ప్రాతినిధ్యం సామర్థ్యాలకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి.*

---

సమస్యాసాధన

1. రాణి తన పుట్టిన రోజునాడు 40 చాక్లెట్లు కొన్నది. వాటిలో సగం చాక్లెట్లను మిత్రులకు ఇచ్చింది. పావు భాగం చాక్లెట్లను టీచర్లకు ఇచ్చింది. అయితే, టీచర్లకు ఇచ్చిన చాక్లెట్లు ఎన్ని?
   1) 20
   2) 5
   3) 10
   4) 30

**అనుసంధానం**

2. **12 ÷ 2 = 6** ఈ వాక్యానికి సరిపడే గుణకార వాక్యం ఏది?
   1) 12 × 2 = 6
   2) 6 × 6 = 12
   3) 12 × 6 = 2
   4) 6 × 2 = 12

**భావ ప్రసారం (వ్యక్తీకరణ)**

3. **3/4** అనగా
   1) 4 కంటే 3 చిన్నది.
   2) 3 వస్తువులను ఒక్కొక్కదానిని 4 భాగాలు చేయడం.
   3) 4 భాగాలలో 3 భాగాలు తీసుకోవడం.
   4) 4 వస్తువులను 3 భాగాలు చేయడం.

**కారణాలు చెప్పడం-నిరూపణలు చేయడం**

4. **"28, 21, 14, ......"** ఈ క్రమంలో తరవాత వచ్చే సంఖ్య ఏది?
   1) 6
   2) 7
   3) 8
   4) 9

**దృశ్యీకరణ-ప్రాతినిధ్యం**

5. పేపర్‌పై అగ్గిపెట్టెను ఉంచి, దాని అంచు వెంబడి పెన్సిల్‌తో గీస్తే ఏర్పడే ఆకారం ఏది?
   1) చతురస్రం
   2) వృత్తం
   3) త్రిభుజం
   4) దీర్ఘచతురస్రం

## 5వ తరగతి ప్రవేశ పరీక్ష
## 'పరిసరాల విజ్ఞానం' నమూనా ప్రశ్నలు

---

గమనిక: *విషయావగాహన, ప్రశ్నించడం-పరికల్పనలు చేయడం, ప్రయోగ నైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలు, బొమ్మలు గీసి భాగాలు గుర్తించడం/ పట నైపుణ్యాలు సామర్థ్యాలకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి.*

---

**విషయావగాహన**

1. సాలెపురుగు గూడుకు, పక్షి గూడుకు గల ముఖ్యమైన తేడా
   1) సాలెపురుగు గూడు దారం లాంటి దానితో కడుతుంది. పక్షి పుల్లలు, పీచుతో కడుతుంది.
   2) సాలెపురుగు గూడు గోడ మూలల్లో ఉంటుంది. పక్షి గూడు చెట్ల మీద ఉంటుంది.
   3) పక్షి గూటిలో పిల్లలు కూడా ఉంటాయి. సాలెపురుగు గూటిలో సాలెపురుగు ఒక్కటే ఉంటుంది.
   4) ఆహారం కోసం పక్షి బయటకు వెళ్తుంది. సాలెపురుగు గూటిలోనే ఉంటుంది.

**ప్రశ్నించడం-పరికల్పనలు చేయడం**

2. పహాణి లేదా అడంగల్ గురించి తెలుసుకోవడానికి గ్రామ కార్యదర్శిని నీవు ఏం ప్రశ్న అడుగుతావు?
   1) గ్రామ కార్యదర్శి అంటే ఎవరు?
   2) అడంగల్‌లో మీరు వేటి గురించి సమాచారం నమోదు చేస్తారు?
   3) రెవెన్యూ సహాయకుడు మీకు ఎలా సహాయపడతాడు?
   4) రేషన్‌కార్డు కోసం ఎవరికి దరఖాస్తు చేయాలి?

**ప్రయోగ నైపుణ్యాలు**

3. ఏ విత్తనం ఎన్ని రోజులకు మొలకెత్తుతుందో తెలుసుకోవడానికి నీకు కావలసిన పరికరాలు/ సామగ్రి?
   1) కుండీలు, మట్టి, రకరకాల గింజలు.
   2) నీరు, మట్టి, కుండీలు, రకరకాల గింజలు.
   3) నీరు, మట్టి, కుండీలు, రకరకాల గింజలు, గడియారం.
   4) నీరు, మట్టి, కుండీలు, రకరకాల గింజలు, స్కేలు.

**సమాచార నైపుణ్యాలు**

4. మీ కుటుంబం వేసవి సెలవుల్లో తాజ్‌మహల్ చూడడానికి వెళ్ళాలనుకున్నారు. ఇందుకోసం రైలులో టికెట్లు రిజర్వ్ చేసుకోవడానికి ఏ ఏ సమాచారం సేకరించాలి?
   1) ఆగ్రా వెళ్ళే రైళ్ళ వివరాలు.
   2) రైలులో ఖాళీల సమాచారం.
   3) ఆగ్రాలో బస చేయడానికి సౌకర్యాలు
   4) పైవన్నీ

**బొమ్మలు గీసి భాగాలు గుర్తించడం/ పట నైపుణ్యాలు**

5. వరంగల్ జిల్లాను ఆనుకొని ఉన్న జిల్లా?
   1) విశాఖపట్టణం
   2) కరీంనగర్
   3) ఆదిలాబాద్
   4) మహబూబ్‌నగర్

# ریاستی ادارہ برائے تعلیمی تحقیق و تربیت' آندھرا پردیش' حیدر آباد۔

## جماعت پنجم: داخلہ امتحان (نمونہ سوالات مضمون اردو)

نوٹ: روانی سے پڑھنا اور سمجھنا' لفظیات' زبان شناسی (قواعد) کے بارے میں جانیں گے۔

ان استعداد سے متعلق Multiple choice سوالات ہوں گے۔

**I۔ روانی سے پڑھنا اور سمجھنا**

1۔ ''ریحان نے ماں کی نصیحت کو ان سنی کر دیا''

a) ریحان نے ماں کی نصیحت کو مان لی۔

b) ریحان نے ماں کی نصیحت نہیں مانی۔

c) ریحان نے ماں کی نصیحت نہیں سنی۔

d) ریحان نے ماں کی نصیحت سنی۔

2۔ ''دھوپ کے مارے خلقت حیراں'' اس مصرعہ کا مطلب کیا ہے؟

a) دھوپ کی وجہ سے مخلوق بہت خوش ہے۔

b) دھوپ کی وجہ سے مخلوق بہت پریشان ہے۔

c) دھوپ کی وجہ سے مخلوق جھوم رہی ہے۔

d) دھوپ کی وجہ سے مخلوق دکھی ہے۔

**II۔ لفظیات**

3۔ ''کبوتر' طوطا' کوئل' بندر'' ان میں الگ لفظ ہے۔ اس کی نشان دہی کیجیے۔

a) کبوتر b) طوطا

c) بندر d) کوئل

4۔ ''رشتہ دار آ چکے تھے۔ گھر میں گہما گہمی تھی'' اس میں لفظ گہما گہمی کے معنی یہ ہیں۔

a) خاموشی b) غم

c) دھوم دھام

**III۔ زبان کے بارے میں جانیں گے۔ (زبان شناسی)**

5۔ لڑکا اسکول جا رہا ہے۔ اس جملے میں ''فعل'' کی نشاندہی کیجیے۔

a) لڑکا b) اسکول

c) جا رہا d) ان میں سے کوئی نہیں

# ریاستی ادارہ برائے تعلیمی تحقیق وتربیت، آندھرا پردیش، حیدرآباد

## جماعت پنجم داخلہ امتحان  ''ریاضی'' نمونہ سوالات

نوٹ: مسئلہ کا حل، ربط/تعلق، اظہار، وجوہات بیان کرنا، استدلالی ثبوت، نمائندگی جیسے استعدادوں سے متعلق سوالات ہوں گے

### مسئلہ کا حل

1۔ رانی نے اپنی تاریخ پیدائش پر 40 چاکلیٹ خریدا۔ ان میں آدھے چاکلیٹ اپنے دوستوں کو دیئے۔ پاؤ حصہ ٹیچرس کو دیا۔ بتایئے کہ ٹیچرس کو کتنے چاکلیٹ دیئے گئے۔

a) 20　　b) 5

c) 10　　d) 30

### ربط/تعلق

2۔ 6=2÷12 اس جملے کے مساوی ضربی جملہ کونسا ہے۔

a) 12×2=6　　b) 6×6=12

c) 12×6=2　　d) 6×2=12

### اظہار

3۔ 3/4 کا مطلب

a) 4 سے 3 چھوٹا ہے۔　　b) 3 چیزوں کو ایک ایک 4 حصے کرنا۔

c) 4 حصوں میں 3 حصے لینا۔　　d) 4 اشیاء کو 3 حصے کرنا۔

### وجوہات بیان کرنا۔ استدلالی ثبوت

4۔ ''28,21,14,..........'' اس تسلسل میں بعد میں آنے والے عدد کون سا ہے؟

a) 6　　b) 7

c) 8　　d) 9

### نمائندگی

5۔ کاغذ پر دو دیا سلائی کی ڈبی رکھ کر اس کے کناروں سے پنسل سے لکیر کھینچی جائے تو کون سی شکل بنے گی؟

a) مربع　　b) دائرہ

c) مثلث　　d) مستطیل

# ریاستی ادارہ برائے تعلیمی تحقیق وتربیت' آندھراپردیش' حیدرآباد

## جماعت پنجم داخلہ امتحان ''ماحولیاتی مطالعہ'' نمونہ سوالات

---

**نوٹ:** تصورات کی تفہیم' سوال کرنا' مفروضہ قائم کرنا' تجرباتی مہارتیں' معلوماتی مہارتیں' شکلیں اتارنا' حصوں کی نشاندہی کرنا/نقشہ جاتی مہارتیں وغیرہ سے متعلق سوالات ہوں گے۔

---

### تصورات کی تفہیم

1۔ مکڑی کی جال اور پرندے کے گھونسلے میں اہم فرق

a) مکڑی کی جال دھاگے جیسی شئے سے بنائی جاتی ہے۔ پرندے۔

b) مکڑی کی جال دیوار کے کونوں میں ہوتی ہے۔ پرندوں کے گھونسلے درختوں پر ہوتے ہیں۔

c) پرندوں کے گھونسلے میں بچے بھی ہوتے ہیں۔مکڑی کے جال میں صرف مکڑی ہی ہوتی ہے۔

d) غذا کے لیے پرندہ باہر جاتا ہے۔مکڑی اپنی جال میں ہی رہتی ہے۔

### سوال کرنا۔مفروضے قائم کرنا

2۔ پہانی اوراڈنگل کے بارے میں جاننے کے لیے آپ گرام پنچایت سکریٹری سے کیا سوال کریں گے؟

a) گرام پنچایت سکریٹری کون ہیں؟ b) اڈنگل میں آپ کون سی معلومات درج کرتے ہیں؟

c) گاؤں کے روینواسسٹنٹ آپ کی کس طرح مدد کرتے ہیں؟ d) راشن کارڈ کے لیے کس کودرخواست دینا چاہیے؟

### تجرباتی مہارتیں

3۔ کونسا بیج کتنے دن میں اُگتا ہے معلوم کرنے ضروری آلات/اشیاء یہ ہیں۔

a) گملے' مٹی' مختلف قسم کے بیج۔ b) پانی' مٹی' گملے' مختلف قسم کے بیج۔

c) پانی' مٹی' مختلف قسم کے بیج' گھڑی۔ d) پانی' مٹی' گملے' مختلف قسم کے بیج' اسکیل۔

### معلوماتی مہارتیں

4۔ آپ کا خاندان چھٹیوں میں تاج محل دیکھنا چاہتا ہے اس کے لیے ریل ٹکٹ ریزرویشن کروانے کون سی معلومات حاصل کرنی چاہیے

a) آگرہ جانے والی ریل کی تفصیلات۔ b) ریل خالی سیٹوں کی تفصیلات۔

c) آگرہ میں مقام کرنے کے لیے سہولتوں کے متعلق۔ d) یہ تمام۔

### شکلیں اتارنا حصوں کی نشاندہی کرنا/نقشہ جاتی مہارتیں

5۔ ورنگل ضلع سے لگے ہوئے اضلاع

a) وشاکھاپٹنم b) کریم نگر

c) عادل آباد d) محبوب نگر